29 రోజు

ప్రభువా, మాకు ప్రార్థించుట నేర్పించండి

లూకా 11:1-13

కంఠస్థ వాక్యం – లూకా 11:9

“అడుగుడి, మీకియ్యబడును; వెదకుడి, మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును.”

1. రండి – దేవునిని మీ తండ్రిగా చూసి ఆయన దగ్గరకు రండి

⇒“తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక; నీ రాజ్యము వచ్చుగాక.” **– లూకా 11:2**

⇒ప్రార్థన గురించి ఆలోచించినప్పుడు, నాకు మొదట కలిగే భావన ఏమిటి? శాంతి? ఆనందం? అపరాధ భావం? భయం? నిస్సారత? గందరగోళం? భాద్యత? దేవుని కోసం ఆకలి?)

⇒సాధారణంగా ప్రార్థనలో దేవుని దగ్గరకు క్రమం తప్పకుండా రాకుండా నన్ను ఏమి అడ్డుకుంటోంది? (బిజీగా ఉండటం? ఏకాగ్రత దెబ్బతినడం? అలసట? అపరాధ భావం? నిరాశ? ఏమి చెప్పాలో తెలియకపోవడం?)

⇒నేను దేవుని దగ్గరకు వెళ్ళేటప్పుడు, ఆయనను మెప్పించాల్సిన వ్యక్తిగా వెళ్తున్నానా, లేక నన్ను ఆహ్వానించే తండ్రిగా వెళ్తున్నానా?

⇒“క్రీస్తు కారణంగా నేను దేవుని దగ్గరకు నిజాయితీగా రావచ్చు” అని నిజంగా నమ్మితే నా ప్రార్థన జీవితంలో ఏమి మారుతుంది?

⇒**నా ప్రార్థన:** “తండ్రీ, మీ దగ్గరకు నిజాయితీగా రావడం నేర్పించండి. మిమ్మల్ని మెప్పించడానికి ప్రయత్నించడం మానేసి, మీతో ఉన్న సంబంధాన్ని ఆనందించడం నేర్పించండి.”

2. అడుగుతూనే ఉండండి – విసిగిపోవద్దు

⇒“అడుగుడి, మీకియ్యబడును; వెదకుడి, మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును.” – **లూకా 11:9**

⇒చాలాకాలం సమాధానం రాక నేను దాదాపు ప్రార్థించడం మానేసిన ఒక విషయం ఏదైనా ఉందా?

⇒ఆ నిరీక్షణ నాలో ఎలాంటి మార్పును తెచ్చింది? (నా విశ్వాసాన్ని బలపరిచిందా? నిరుత్సాహపరిచిందా? కోపం తెచ్చిందా? గందరగోళం కలిగించిందా? అసహనం పెంచిందా? లేక దేవునిపై మరింత ఆధారపడేలా చేసిందా?)

⇒నేను దేవునిని దేని గురించైనా ప్రార్థనలో అడుగుతుండగా, ఆయన నన్ను కూడా ఏదైనా విషయంలో విధేయతతో కూడిన అడుగు వేయమని పిలుస్తున్నాడా?

⇒**నా ప్రార్థన:** “తండ్రీ, ఆందోళనకు అనుమానానికి చింతకు చోటివ్వకుండా అడగడం కొనసాగించేలా నాకు సహాయం చేయండి. మీరు చూపిన దానికి విధేయత చూపి, మీ సమయాన్ని నమ్మడం నేర్పించండి.”

3. విశ్వసించండి – తండ్రి మనస్సు నందు విశ్వాసము ఉంచడం

⇒“అయితే పరలోకమందున్న మీ తండ్రి తనను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంత నిశ్చయంగా అనుగ్రహించును!” – **లూకా 11:13**

⇒నా జీవితంలో దేవుని నమ్మడం నాకు కష్టంగా అనిపిస్తున్న ఏదైనా విషయం ఉందా?

⇒దేవుడు నేను కోరిన సమాధానము ఇస్తేనే ఆయనను నమ్ముతున్నానా? లేక అర్థం కాకపోయినా ఆయనను నమ్మడం నేర్చుకుంటున్నానా?

⇒ఇప్పటివరకు దేవుడు చూపిన విశ్వాస్యతలో నేను గుర్తుచేసుకోవాల్సిన విషయాలు ఏమిటి?

⇒నేను తిరిగి దేవుని చేతుల్లో ఉంచాల్సిన విషయాలు ఏమిటి? (నా పిల్లల భవిష్యత్తుని? ఆరోగ్యమా? వివాహమా? ఉద్యోగమా? భవిష్యత్తా? ఆర్థిక పరిస్థితా? పరిచర్యా? మూసుకుపోయిన తలుపా? చాలాకాలంగా ఎదురుచూస్తున్న సమాధానమా?)

⇒**నా ప్రార్థన:** “తండ్రీ, నాకు అన్నీ అర్థం కావడం లేదు. అయినా మీ హృదయాన్ని నమ్ముతున్నాను. ఈ రోజుకు కావలసిన మీ ఆత్మను, జ్ఞానాన్ని, బలాన్ని నాకు ఇవ్వండి.”

నా ప్రార్థనలో ఇవి ఉండేలా చూసుకుంటాను:

వాక్యం – స్తుతి/కృతజ్ఞత – నిజాయితీగా మాట్లాడటం – అడగటం – వినటం — సమర్పించటం

రోజంతా ప్రార్థన – ఈ ప్రార్థనలను పూర్తి చేయండి:

ఉదయం లేవగానే:

"తండ్రీ, ____."

నేను ఆందోళన పడుతున్నప్పుడు:

"తండ్రీ, ____."

ఒక ముఖ్యమైన నిర్ణయం ముందు:

"తండ్రీ, ____."

ఏదైనా మంచి విషయం జరిగినప్పుడు:

"తండ్రీ, ____."

నేను తప్పిపోయినప్పుడు:

"తండ్రీ, ____."

నాకు అర్థం కాకపోయినప్పుడు:

"తండ్రీ, ____."

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు:

1. రండి – దేవునిని మీ తండ్రిగా చూసి ఆయన దగ్గరకు రండి

2. అడుగుతూనే ఉండండి — విసిగిపోవద్దు

3. విశ్వసించండి – తండ్రి మనస్సు నందు విశ్వాసము ఉంచడం